**PRESS MONITOR**

Publication : Vishalandhra
Edition : Hyderabad
Date : September 22, 2016

***Headline:*** *New Water purifiers enters in to market*

# మార్కెట్లో వాటర్ ప్యూరిఫయర్లు




విశాలాంధ్ర బ్యూరో-హైదరాబాద్: శానిటరీ వేర్‌లో అగ్రశ్రేణి కంపెనీ అయిన హెచ్ఎస్ఐఎల్ సంస్థ నూతన వాటర్ ప్యూరిఫయర్లను తెలుగు రాష్ట్రాల మార్కెట్లోకి బుధవారం ప్రవేశపెట్టింది. మూన్‌వా బ్రాండ్ పేరిట 4 వేరియంట్లలో ఇవి అందుబాటులోకి వచ్చాయి. ఒపేసస్ ప్రీమియం, ఒపేషస్ అకేలోస్ ప్రీమియం, అకేలస్, ఎజిల్‌గా ఇవి లభిస్తున్నాయి. అత్యంత సురక్షితమైన తాగు నీటిని అందించడమే లక్ష్యంగా పెట్టుకుని వీటిని తయారు చేసినట్లు సంస్థ ప్రెసిడెంట్ (కన్స్యూమర్ బిజినెస్) రాకేష్ కౌల్ తెలిపారు. ఈ ప్యూరిఫయర్లలో హెక్సాప్యూర్ టెక్నాలజీని వినియోగించామన్నారు. ఇన్‌స్టాలేషన్, ఫ్రీ పోస్ట్ సేల్స్ డెమో, ప్రివెంటివ్ మెయినటెనెన్స్, డీ, రీ ఇన్‌స్టాలేషన్ తదితర సౌకర్యాలను కొనుగోలు దారునికి ఉచితంగా సంస్థ అందిస్తుంది. ఈ ప్యూరిఫయర్ల ధర రూ.12,990 నుండి రూ.26,990 మధ్య ఉంది. బిల్డింగ్, కంటైనర్ గ్లాస్‌వేర్ ఉత్పత్తులతో పాటు హోమ్ అప్లయెన్సెస్, వాటర్ హీటర్లు, గీజర్లను కూడా ఈ సంస్థ తయారు చేస్తోంది.